అమృత్‌కిరణ్ కథలపోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కథ (250/-)

# కుడి ఎడమైతే...

-శ్రీరాగి

"అరే నానిగా... తాతయ్య దగ్గర డబ్బులు తీసుకొని ఇలా ఇయ్యి..." అడిగింది మనుమడు కృష్ణని శాంతమ్మ.

"తాతయ్యా! డబ్బులట..."

"ఇవిగో... పాలబ్బాయి కివ్వాలి... నానమ్మ కియ్యి.." తాతయ్య.. కరెన్సీ నోట్లు అందించాడు.

"నానమ్మా! ఇవిగో డబ్బులు... " అంటూ కృష్ణ తన ఎడమ చేత్తో, తాతయ్య ఇచ్చిన కరెన్సీ నోట్లను నానమ్మ చేతికియ్య బోయాడు.

"వెధవా! ఎడంచేత్తో ఇస్తావా డబ్బులు! కుడి చేత్తో ఇవ్వు..."

నానమ్మ...శాంతమ్మ మనుమడిని కేకలేసింది. మనమడు కరెన్సీ నోట్లను ఎడమ చేతినుంచి కుడిచేతిలోకి మార్చుకొని...శాంతమ్మ కిచ్చాడు.

వాడికి తొమ్మిదో ఏడు నడుస్తోంది. వాడి చురుకైన బుర్రలో సందేహం వచ్చింది.

"డబ్బులు ఎడం చేత్తో ఇస్తేయేం నానమ్మా!"

"దరిద్రంరా... దరిద్రం చుట్టుకొంటుంది..."

"ఎందుకని?"

"ఎందుకంటే.. అపరిశుభ్ర పనులన్నీ... ఎడమ చేత్తో చేస్తాం కనక... అందుకని... కొంచెం కుడి.. ఎడమ చూడాల్రా అబ్బాయి.."

"మరి ఎడం చెయ్యిలేకపోతే... అది చేసే పనులన్నీ ఏచేత్తో చెయ్యాలి..."

'లా' పాయింటు తీశాడు సూక్ష్మగ్రాహి మనుమడు కృష్ణ..

"కుడిచేత్తోనే చెయ్యాలి... అన్నం కూడా కుడిచేత్తోనే తినాలి... అది వాళ్ళ ఖర్మ!"

నానమ్మ చెప్పింది...

"దేవుడు మనకు రెండు చేతులెందుకిచ్చాడు నానమ్మా! ఓ చెయ్యి చాలదూ..."


"మంచి పనులు.. కుడిచేత్తోనూ... చెడ్డ పనులు... ఎడమచేత్తోనూ చెయ్యాలని.. రెండు చేతులిచ్చాడ్రా...'

అంటే రెండు చేతులూ.. ఒకటి కాదా నానమ్మ!

"ఎలా అవుతై?"

నానమ్మ సమాధానం... మనుమఢిని తృప్తిపరచినట్లు లేదు...

ఇది శాంతమ్మ ఇంట్లో మూన్నాళ్ళ క్రిందట



జరిగిన ముచ్చట!

☆ ☆ ☆

ఆ రోజు... పాపం శాంతమ్మ ఎవరి ముఖం చూసి లేచిందో! పిల్లి ముఖం మటుకు కాదని చెప్పొచ్చు... ఎందుకంటే ... వాళ్ళింట్లో ఓ పెంపుడు పిల్లి ఉంది.. దానికి రోజూ.. ఉదయం పాలూ.. పది గంటలకు పెరుగన్నమూ.. పెడ్తారు... రాత్రి ఎక్కడనిద్ర పోతుందో ఏమో... తెల్లవారుతూనే... పంచవాకిలి తెరుస్తూనే... ప్రత్యక్షమవుతుంది. దానికి మనిషి కన్నా ఎక్కువ తెలివి తేటలే ఉన్నాయి. సాధ్యమైనంత వరకూ.. ఉదయం.. ఎవరికీ ఎదురుగా రాదు... అయినా ఉదయమే దాని ముఖం చూసినా ఎవరికీ ఏంకాలేదింత వరకూ...

లేచిన వేళా విశేషం కాబోలు!

గది బీరువాలో బట్టలు సర్దుతూ.. ఏ మరుపాటున శాంతమ్మ... ఓ గుండ్రటి ప్లాస్టిక్ సీసా మీద కాలు పెట్టడం.. అది జర్రున దొర్లుతూ... పోవటం... కాలు జారి శాంతమ్మ... నేల మీద పడబోతూ... ఎడమ చేతిని నేల మీద ఆనించటం... ఆ బరువుకి... మణికట్టు ఎముక క్లిక్కు మనటం... ఆమెకు కళ్ళు తిరిగి.. నేల మీద కూలబడటం... క్షణాల మీద జరిగాయి.

నేల మీద పడ్డ చప్పుడికి హాల్లో ఉన్న... శాంతమ్మ కూతురు.. ఆఫీసుకు వెళ్ళటానికి తయారవుతున్నామె.. హఠాలున వచ్చి... నేల మీద పడిపోకుండా.. శాంతమ్మను పట్టుకుంది.

కొన్ని క్షణాలు శాంతమ్మకి కళ్ళు చీకట్లు కమ్మినై కాసేపటికి.. 'అబ్బా!' అంటూ మూలిగింది శాంతమ్మ.. ఎడమచేతి మణికట్టు క్షణాల మీద ఉబ్బుకొచ్చింది..

"నొప్పి!..." మూలిగింది శాంతమ్మ.

"అమ్మ పడింది!" పెద్దగా కేకపెట్టింది కూతురు రాధ..

వంటింట్లో పనిమీద ఉన్న శాంతమ్మ భర్త రమణారావు, కొడుకు వినయ్... పరుగెత్తుకొచ్చారు.

"ఏమైంది?" అడిగారు ఆదుర్దాగా.

వాళ్ళు అందరూ కలిసి శాంతమ్మను మెల్లగా లేపి.. హాలులో ఆమె మంచం మీద పడుకో పెట్టారు.

"అరే! మణికట్టు ఎంత వాచిందో!" భర్త రమణారావు అన్నాడు.



## పెట్రోల్ ట్యాంక్

"బ్రేకుల్లేవు, హారన్ లేదు, హెడ్ లైట్స్ లేవని తెలిసీ కూడా ఈ డొక్కు కారును ఎందుకు కొన్నావురా"

"పెట్రోల్ టాంక్ కూడా లేదని తెలిసి"

-చుక్కల గోపిచందర్
మహబూబాబాద్.

"డాక్టరుని పిలవండిరా..." శోకాలు పెట్టింది శాంతమ్మ.

రమణారావు కుటుంబానికి ముగ్గురు డాక్టర్లు ఉన్నారు... ఒకాయన అలోపతీ.. ఒకాయన యునానీ... మరొకాయన హోమియోపతి...

శాంతమ్మ ఎడమ మూత్ర పిండం చెడిపోవడంతో ఇంతమంది డాక్టర్లు అవసరమయ్యారు.

ఈ మధ్య నాలుగో డాక్టరు పరిచయమయ్యాడు... ఆయన మూలికా వైద్యుడు... పై ముగ్గురు డాక్టర్లు.. నయంచెయ్యలేని.. శాంతమ్మ మూత్ర పిండాల వ్యాధిని తన మూలికా వైద్యంతో ఆయన అదుపులో ఉంచాడు.

మొదటగా యునానీ డాక్టరు వచ్చాడు. ఆయన ఏదో 'ఆయిల్' మణికట్టుమీద రాసి.. నొప్పి తగ్గటానికి బిళ్ళలిచ్చాడు. ఆయన వెళ్ళిపోయిన గంటకు ఆస్పత్రి డాక్టర్లు పన్నెండు గంటల వేళ శాంతమ్మను చూడటానికి వచ్చాడు..

ఆమె ఎడమ మణికట్టును ఆయన పరీక్షచేశాడు. అప్పటికీ మణికట్టు బాగావాచి ఉంది.. నొప్పి ఉంది.. అయితే శాంతమ్మ శోకాలు తగ్గినై.


"ఫ్రాక్చరయి ఉంటుంది.. నర్సింగ్ హోముకు తీసుకెళ్ళి కట్టు కట్టించండి.. ఆయనే నొప్పి తగ్గటానికి మందులు రాస్తాడు.. బ్యాండేజీ.. ఎంత లేదన్నా ఆరు వారాలుంచాలి.. అయితే గాభరా పడాల్సిందేమీ లేదు..' అన్నాడు అలోపతీ డాక్టరు..

"డాక్టరు గారూ.. నొప్పి ఎక్కువగా ఉంది. బిళ్ళ వేసుకున్నాక... ఇప్పుడే కొంచెం తగ్గుతున్నట్టుంది.. నా చెయ్యి మళ్ళీ సరిగా వస్తుందంటారా?"

ఆత్రంగా అడిగింది శాంతమ్మ.

డాక్టరు గారు మందహాసం చేసి ఇలా అన్నారు...

"తగిలింది చిన్న దెబ్బే.. బ్యాండేజీ కట్టకపోయినా.. మందు బిళ్ళలతోనే.. తొలిగిన ఎముక తన స్థానంలోకి వస్తుంది. కాని కట్టుకట్టకపోతే.. వేళ్ళు.. వంకరపోవచ్చు.. బ్యాండేజీ వేస్తే.. ఆ అవలక్షణం రాదు.. చెయ్యి



కె.రఘునాథ్, వెలపూర్, హుజూరాబాద్, కరీంనగర్-505122.

సరిగా వస్తుంది..''

"ఆస్పత్రికి తీసుకెళ్తేనో..'' అడిగాడు కొడుకు వినయ్..

"వద్దు.. క్యాజువాలిటీలో.. ఏ పోస్టు గ్రాడ్యుయేటు స్టూడెంటో ఉంటాడు.. ఆ మహాను భావుడు చేతిని అటూ ఇటూ తిప్పడంతో. సగం తొలిగిన ఎముక పూర్తిగా స్థానభ్రష్టమవుతుంది. డ్యూటీలో ఉన్న 'ఎముకల నిపుణుడు'' (ఆర్థో పెడీషియన్) రావటానికి చాలా ఆలస్యం అవుతుంది..అంతసేపు శాంతమ్మ గారు కూర్చోలేరు... ఏ నర్సింగ్ హోంకు తీసుకు వెళ్ళినా.. వెంటనే ఎక్సరే తీసి.. బ్యాండేజీ వేస్తారు. ఈలోగా ఈ యాంటీ బయాటిక్ బిళ్ళా, నొప్పి బిళ్ళా వాడండి...'' అంటూ మందుల చీటీ రాశాడు.

కాసేపు కూర్చొని ఆయనవెళ్ళి పోయాడు.. వినయ్.. తన కార్యాలయంలో కొలీగు కుమారుడి నర్సింగ్ హోంకు ఫోన్‌చేస్తే... "డాక్టరు గారు ఆపరేషను గదిలో ఉన్నారు. సాయంకాలం ఐదింటికి తీసుకు రండి...'' అంటూ సమాధానం వచ్చింది.

నర్సింగ్ హోమ్‌లో సాయంకాలం ఆరు గంటలకు.. శాంతమ్మ మణికట్టుకు ఎక్స్-రే తియ్యటం, డాక్టరు గారు బ్యాండేజీ తీసి, మందు బిళ్ళలు రాయటమయింది.

ఇంటికి వచ్చేటప్పటికి రాత్రి ఎనిమిది గంటలైంది. మేడ నుంచి వ్రేలాడ తీసిన సంచీలో 90 డిగ్రీల కోణంలో బ్యాండేజీ కట్టిన చేతిని ఉంచుకోవాలి..

ఆ బ్యాండేజీ చేత్తో... కుడి ప్రక్కకు తిరగటానికి లేదు.. ఓ ప్రక్కనేరాత్రంతా పడుకోవటం, మొదట్లో కష్టమనిపించింది శాంతమ్మ కు... తర్వాత అలవాటయింది.



## లాయర్

టీచర్ : "అమ్మాయ్! నీ పేరేమిటి? ఎవరమ్మాయివి?''

విద్యార్థిని : "దేవుని మీద ప్రమాణము చేసి, అంతా నిజమే చెబుతాను టీచర్, నాపేరు శ్యామల మా నాన్న గారు లాయర్, పేరు విశ్వనాథం.

-పి.సంపత్‌కుమార్, కాకినాడ.

ఎలా అయినా బ్యాండేజీ వేసిన తర్వాత శాంతమ్మ కష్టాలు ప్రారంభమయ్యాయి.

ఒక్క కుడి చేత్తోనే అన్ని పనులు చెయ్యటం ఎలా సాధ్యమో శాంతమ్మకు అర్థం కాలేదు.. కుడిచేత్తో అన్నం తినగలిగినా.. అన్ని పదార్థాలు ఇంకొకళ్ళు వడ్డించాలి.. మంచినీళ్ళ గ్లాసు ఎంగిలి చేత్తో తీసుకోవాలి. ఎడమ చేయి బాగా ఉంటే అందుకు పనికి వచ్చేది.

తిని, చెయ్యి కడుక్కోవాలన్నా ఇంకొకళ్ళు చేతి మీద నీళ్ళు పొయ్యాలి.

టూత్ బ్రష్ చేత్తో పట్టుకుంటే.. ఎవరన్నా బ్రష్ మీద పేస్టు వెయ్యాలి..

ఒక చేత్తో చీర ఎలా కట్టుకోవటం?

జడ ఎలా వేసుకోవటం?

తన కూతురు... రాధ మీద ఆధారపడటం శాంతమ్మకు తప్పలేదు..

కాళ్ళల్లో, చెవుల్లో చుక్కలు (మందు) వేసుకోవాలన్నా ఒక్క చేత్తో సాధ్యం కావడం లేదు.

రెండు చేతులు బాగా ఉన్నప్పుడు శాంతమ్మ ఎంత పనిచేసేదనీ!

రంగు వెలిసి పోయిన తలుపులకు... ఆమె ఎన్నో అందమైన రంగులు ఎంతో కష్టపడి వేసింది.. ఆ తలుపులు.. క్రొత్త రంగులతో అందంగా ప్రకాశిస్తున్నాయి..

ప్లాస్టిక్ వైరు తెగిపోయిన కుర్చీకి నవారు అల్లి.. అమర్చి మళ్ళీ పనికొచ్చేటట్టు చేసింది.. ఇంట్లో ఏ వస్తువు చెడిపోయినా.. తన రెండు చేతులతో ఆమె బాగు చేసేది.. గోడలకు పట్టిన బూజు దులిపేది.

ఒక చేత్తో బట్టలుతకడం ఎలా?

ఆపని కూతురు రాధ.. చేస్తోందిప్పుడు.


☆ ☆ ☆

శాంతమ్మ పెద్ద కొడుకు హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్నాడు. వాడికిద్దరు సంతానం.. ఒక కొడుకూ, కూతురూ..

కొడుకు కృష్ణ తొమ్మిదేళ్ళ వాడు.. కూతురు.. పన్నెండేళ్ళు, కొడుకు అయిదోతరగతి.. కూతురు తొమ్మిది చదువుతున్నారు.మనుమడు కృష్ణ.. 'కరాటే' లో మూడు బెల్టులు సాధించాడింత వరకూ..

'ఇప్పటి నుంచే వాడికెందుకు కరాటే?'' సణుగుతోంది శాంతమ్మ...


వాడెక్కడ కాళ్ళూ.. చేతులూ విరగ్గొట్టు కొంటాడే




జి.శ్రీహరి, తండ్రి జి.చిన్న పున్నయ్య, రావూరిపేట, వేటపాలెం(పోస్ట్), ప్రకాశం - జిల్లా.

# సమయస్ఫూర్తి

ఈ మధ్య ఓ పార్టీలో ఎదురుపడిన మమతా కులకర్ణిని చూసి - 'నువ్వీ డ్రెస్‌లో చాలా బాగున్నావ్' అంటూ - 'ఆ మొహం గురించి కూడా కొంచెం శ్రద్ధ తీసుకుంటే బాగోదా' అని నోరు జారాట్ట అనిల్. మమతా మొహంలో ఫీలింగ్స్ కనిపెట్టగానే వెంటనే - 'నేను కూడా నా మొహం గురించి శ్రద్ధ తీసుకోవాలి. ఏ మాత్రం ఎక్కువ తిండి తిన్నా ఉబ్బినట్టుగా తయారయిపోతుంది' అని నాలిక్కరుచుకున్నాట్ట అనిల్ కపూర్! ఎంతయినా హీరో కదా! పొరపాటు చేసినా సరిదిద్దుకోగలడు!



మోనని ఆమె భయం.

"చిన్నప్పటి నుంచి నేర్చుకొంటేనే కరాటే వస్తుంది.. నేర్చుకోనీ.. ఆ విద్యలో వాడు రాణిస్తాడేమో! ఎవరు చూశారు!" అంటాడు శాంతమ్మ భర్త రమణారావు.

కోడలు టెలిఫోను ఆఫీసులో పనిచేస్తుంది. శాంతమ్మ పడ్డ రెండో రోజు.. ఆమె యోగక్షేమాలు కనుక్కోవడానికి ఫోనుచేసింది..

శాంతమ్మ తన ఎడమ చేయి మణికట్టు ఫ్రాక్చరయిన విషయం చెప్పింది. మరునాడుదయమే.. శాంతమ్మ పెద్ద కొడుకు ప్రభాకర్.. తన కొడుకుతో.. హైదరాబాదు నుంచి సాయంకాలం కల్లా తల్లిని పరామర్శించటానికి వచ్చాడు.

శాంతమ్మ.. వచ్చిన కొడుకునీ.. మనుమడినీ చూసి సంతోషించినా తనకు ఫ్రాక్చరయినందుకు కన్నీరు పెట్టింది.

మనుమడు కృష్ణ వస్తూనే చేతికి బ్యాండేజీ కట్టుకుని మంచం మీద కూర్చున్న నానమ్మను ఆప్యాయంగా వాటేసుకున్నాడు..

వాడికి నానమ్మన్నా, తాతయ్యన్నా, అత్తా, బాబాయి అన్నా బోల్డు ప్రేమ!

"చెయ్యి నొప్పిగా ఉందా నానమ్మా!" పరామర్శించాడు మనుమడు.

"అవున్రా..." అంటూ వాడిని నుదుటి మీద ముద్దు పెట్టుకొంది ఆప్యాయంగా..

"తగ్గి పోతుందిలే నానమ్మా.. భయపడకు!" ధైర్యం చెప్పాడు మనుమడు.

పెద్ద కొడుకు తల్లిని పరామర్శించాడు.

"అదేమిటి? సీసా మీద కాలువెయ్యడమేమిటి?" అన్నాడు.

"కర్మరా.. నాయనా! ఎప్పుడేది జరుగుతుందో ఎవరికి తెలుసు? వాళ్ళను గూడా తీసుకురాక పోయావా?"

అతడు నవ్వి వూర్కున్నాడు.

శాంతమ్మకు చెయ్యి బాగా ఉంటే.. గారెలు తప్పకవండేది..

రమణారావు.. పులిహోర, పాయసంతో, వంట ముగించి.. దసరా పండగ రోజున అమ్మవారికి నైవేద్యం పెట్టాడు.

ఆ రోజు శుక్రవారం!

ఆదివారం నాడు.. పెద్ద కొడుకూ.. మనుమడూ.. శాంతమ్మకు ధైర్యం చెప్పి వెళ్ళిపోయారు.

భగవంతుడు.. మనిషికి.. రెండు కళ్ళూ, రెండు కాళ్ళూ, రెండు చేతులూ.. రెండు చెవులూ.. రెండు మూత్ర పిండాలు ఇవ్వటంలో.. ఆయన మేధాశక్తి ఏమిటో శాంతమ్మ కిప్పుడు అర్థమవుతున్నది.

ఓ కంటితో చూడొచ్చు...

ఓ కాలితో.. నడవచ్చు...

ఓ మూత్ర పిండంతో మనిషి బ్రతకొచ్చు...

ఓ చెవి, చెవిటిదయినా.. రెండో చెవితో వినొచ్చు..

కాని రెండు చేతులూ.. లేకపోతే... ఎన్ని పనులకు ఆటంకం?

ఎడమ చెయ్యి, కుడి చెయ్యి.. రెండూ సమానమే! ఒకటి తక్కువా.. మరొకటి ఎక్కువా లేదు, దేని పని దానిదే!

ఈ సత్యం శాంతమ్మకిప్పుడు అర్థం కాకుండా ఎలా ఉంటుంది? దీపావళి నాడు తన చేత్తో 'జ్యోతులు" వెలిగించలేకపోయింది.


తన ఎడమ చేయి ఎప్పుడు మళ్ళీ యథాస్థితికి వస్తుందోనని...ఆరోజు కోసం శాంతమ్మ ఆశగా ఎదురు చూస్తూనే ఉంది!


శ్రీరాగి,

కేరాఫ్-కె.పి.ఎస్.సుబ్రహ్మణ్యం రావు

ఇ.నం.18/85, కమలానగర్,

'బి' క్యాంప్, కర్నూలు.


కండి ప్రసాదరావు, జంగాల వీధి, బొబ్బిలి - 532 558, విజయనగరం-జిల్లా.